భానుపురి జజ్జనకరి | సూర్యాపేటలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు

కేసీఆర్ కాన్వాయ్‌లో స్వల్పప్రమాదం

వేములపల్లి, ఏప్రిల్ 24: నల్లగొండ జిల్లాలో రోడ్ షోకు హాజరైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్‌లో స్వల్పప్రమాదం చోటుచేసుకున్నది. బుధవారం నార్కట్‌పల్లి-అద్దంకి హైవే మీదుగా మిర్యాలగూడ పట్టణానికి వెళ్తుండగా వేములపల్లి మండల కేంద్రం సమీపంలోని ఇసుకబావిగూడెం డొంకదారి వద్ద కాన్వాయ్‌లోని ఐదు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. వాహనాలు స్వల్పంగా దెబ్బతినగా, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వాహనాలు మిర్యాలగూడకు బయలుదేరి వెళ్లాయి.

పాక్షికంగా దెబ్బతిన్న కేసీఆర్ కాన్వాయ్‌లోని ఓ కారు

కేసీఆర్ సభలో వృద్ధుడి ఆనందతాండవం

కారు గుర్తుకే ఓటేయాలంటూ నినాదం

కేసీఆర్ మేలు మరువలేమంటూ కితాబు

సూర్యాపేటలో ఆకట్టుకున్న మేరుగు నర్సయ్య

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 24: సూర్యాపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోలో ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. కేసీఆర్ రాకతో కోదాడ నియోజకవర్గంలోని రాపోలు గ్రామానికి చెందిన వృద్ధుడు మేరుగు నర్సయ్య ఆనందతాండవం చేశాడు. రోడ్‌షోలో కళాకారులు పాడే ప్రతి పాటకూ నృత్యం చేస్తూ అభిమానం చాటాడు. స్టేజీ పైకి ఎక్కి కేసీఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మీసం మేలేయడం అందరినీ ఆకట్టుకున్నది. సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'ప్రజలారా చెప్తున్నా.. మనకు కేసీఆర్ తొమ్మిదేండ్లు, బొల్లం మల్లయ్య ఐదేండ్లు పాలన చేసిండ్రు. మనకేమైనా మేలు చేసినరంటే వాళ్లే. ఎవరికయ్యా మన ఓటు అంటే కారు గుర్తుకే అంట' అని నర్సయ్య మీసం మేలేయడంతో జనం కేరింతలు హోరెత్తాయి.

సూర్యాపేటలో కారు గుర్తుకే ఓటంటూ మీసం మెలేస్తున్న మెరుగు నర్సయ్య

ఆగమైనం సారూ..

- రైతుబంధు ఇంతవరకు రాలేదు
- కేంద్రాల్లో వడ్లు కొనే దిక్కు లేదు
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయినం
- కేసీఆర్‌కు రైతులు, ప్రజల గోడు
- బస్సు వద్దకు పరుగులు తీసి కన్నీళ్లు

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 24: 'నీళ్లందక, కరెంటు లేక పంటలెండినయ్.. నానా తిప్పలు పడి పండించిన పంటను గౌర్మెంటు సక్కగ కొంటలేదు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయినం. మీరే ఆదుకోవాలె సారూ' అంటూ ప్రజలు, రైతులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. యాత్రలో భాగంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు వెళ్తుండగా నల్లగొండ మండలం ఆర్జాలబావి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బస్సును ఆపారు. కేసీఆర్‌ను చూసి రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి ఉరికివచ్చి తమ బాధలు చెప్పుకొన్నారు. పానగల్‌కు చెందిన రైతు గుండగోని పాపయ్యను కేసీఆర్ పలుకరించగా ఇలా ఆవేదన వ్యక్తం చేశాడు.

కేసీఆర్: పంటలు ఎట్ల పండినయ్?

పాపయ్య : సార్.. పంటలకు నీళ్లందక, కరెంటు సక్కగ లేక సగం ఎండిపోయినయ్.

కేసీఆర్: రైతుబంధు పడ్డదా, మద్దతు ధర..

పాపయ్య: ఇప్పటిదాకా రైతుబంధు పడలె. రుణమాఫీ కాలె. తాలు, తేమ అనుకుంట సాకులు చెప్తున్నరు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తలేరు.

కేసీఆర్: వడ్లు కొంటున్నరా, కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలున్నయా?

పాపయ్య: వడ్లకు మ్యాచర్ ఉందా, తాలు పట్టాలె అని ఇబ్బంది పెడుతున్నరు. ఎండకు సత్తున్నం. 20 రోజులైంది వడ్లు తెచ్చి. కొనకుంట తిప్పులు పెడుతాండ్రు.

కేసీఆర్ : మీ సమస్యలపై పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నా. మీరు అధైర్య పడొద్దు.

పాపయ్య : మళ్లీ మీరే రావాలె సార్. మీ పాలనే బాగుంది. మీ వెంట నడిచేందుకు మేం సిద్ధం.

కేసీఆర్ సార్ పాలనే బాగుండె..

కేసీఆర్ సార్ పాలనే బాగుండె. ఆయన హయాంలో రైతులమంతా గుండెమీద చెయ్యేసుకొని నిద్రపోయినం. టైమ్‌కు రైతుబంధు పడేది. కరెంటు, సాగునీరు పుష్కలంగా ఉండేవి. పంట డబ్బు వెంటనే బ్యాంకులో పడేది. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మా బతుకులు ఆగమైతున్నయ్. రుణమాఫీ, రైతుబంధు, నీళ్లు ఏవీ అందుతలెవ్వు. కేసీఆర్ సారు మిర్యాలగూడకు వస్తున్నడని తెలిసి చూసేందుకు వచ్చిన.

–ధనావత్ మంగ్యానాయక్, రైతు, సీత్లాతండా, మిర్యాలగూడ మండలం

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయినం

సారూ వడ్లు సక్కగ కొంటలేరు. ఇక్కడ కొనే దిక్కులేదు. ఎండలకు చచ్చిపోతున్నం. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోయినం. కరెంటు సక్కగ లేదు. పంటలు పండుతలేవు. రైతులను ఆదుకోవాలంటే మీరే మళ్లీ రావాలె.

–పొగాకు ఆండాళు, రైతు, అన్నెపర్తి

ఇప్పుడు గోస పడుతున్నం

బీఆర్ఎస్ కాలంలనే మా బతుకులు మంచిగైనయ్. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలని మాయదారి మాటలు చెప్పి అందర్నీ ముంచింది. రైతుబంధు ఎవరికి పడ్డయో తెలుస్తలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతులం గోసపడుతున్నం.

–అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, రైతు, కుక్కడం, మాడ్గులపల్లి మండలం

పంటలను ఎండబెట్టింది

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పంటలకు నీళ్లియ్యక ఎండబెట్టింది. సాగర్‌లో నీళ్లున్నా వదలలేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చక ఆగంజేసింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే రైతులు అన్నివిధాల మంచిగున్నరు.

–మజ్జిగపు శ్యామ్, యువ రైతు, వేములపల్లి, నల్లగొండ జిల్లా

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
भारत सरकार का उपक्रम A Government of India Undertaking
సిండికేట్ सिंडिकेट Syndicate Together We Can

హెడ్ ఆఫీస్: 112, జేసీ రోడ్, బెంగళూరు - 560 002

నోటీసు

బ్యాంకింగ్ కంపెనీస్ చట్టం (అక్విజిషన్ అండ్ ట్రాన్స్ఫర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) 1970 ప్రకారం, బ్యాంక్ యొక్క డివిడెండ్ అకౌంట్స్ క్రింద ఏడేళ్లపాటు చెల్లించని మొత్తం, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) కి,.ఏదైతే కంపనీ చట్టం 1956/2003 లో సెక్షన్ 205సి/125, అనుసారం నెలకొల్పబడిందో ఆ అకౌంట్ లోకి బదిలీ చేయబడుతుంది. తదనుసారం, ఆర్థిక సం. 2016-17 లో చెల్లింపు కాని డివిడెండ్ మొత్తం (ఫైనల్)

IEPF కి చెల్లించాల్సిన తేదీ 22.08.2024 అవుతుంది. చెల్లింపు కానీ డివిడెండ్ వివరాలను మా బ్యాంక్ వెబ్ సైట్: www.canarabank.com **"Investor Relation"** లో చూసుకోవచ్చును.

గతంలో అందచేసిన మా వివిధ కమ్యూనికేషన్స్ ప్రకారం, మేము అనేకమార్లు ఇన్వెస్టర్లను చెల్లింపు కానీ డివిడెండ్లను IEPF కి బదిలీ చేసేలోగా చట్ట నియమాల ప్రకారం క్లెయిమ్ చేసుకోమని విన్నవించి ఉన్నాం. అట్టి విధంగా క్లెయిమ్ చేయని షేర్ హోల్డర్లు ఎవరైతే వారి డివిడెండ్ వారంట్లను నగదు చేసుకోలేదో, వారు దయచేసి రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్ఫర్ ఏజెంట్ RTA/బ్యాంక్ ని పైనిచ్చిన అన్ క్లెమ్డ్ డివిడెండ్ బదిలీ యొక్క గడువు తేదీన లేదా ఆ లోపున సంప్రదించమని కోరుతున్నాం. RTA/బ్యాంక్ కాంటాక్ట్ వివరాలు దిగువన ఇవ్వబడ్డాయి:

బ్యాంక్ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్ఫర్ ఏజెంట్ చిరునామా:

KFin Technologies Limited,
యూనిట్ కెనరా బ్యాంక్, సెలీనియం టవర్ బి, ప్లాట్ 31-32,
గచ్చిబౌలి,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడా,
హైదరాబాద్ - 500 032

టోల్ ఫ్రీ నంబర్: 1800 309 4001
ఇమెయిల్ ఐడీ : einward.ris@kfintech.com

లేదా

కింది చిరునామాలో బ్యాంక్ యొక్క కంపెనీ సెక్రటరీని సంప్రదించండి:
ది కంపెనీ సెక్రటరీ,
కెనరా బ్యాంక్, సెక్రెటేరియల్ డిపార్ట్మెంట్
హెడ్ ఆఫీస్ 112, జేసీ రోడ్, బెంగళూరు- 500 002
ఫోన్: 080 221 00250 మరియు
ఇమెయిల్ ఐడీ : hosecretarial@canarabank.com

స్థలం: బెంగళూరు
తేదీ: 25.04.2024

Sd/-
సంతోష్ కుమార్ బారిక్
కంపెనీ సెక్రటరీ

Honda Exclusive Authorized Dealerships: HIMAYAT NAGAR: Autofin Honda - 9985550099, 9908055755; NAMPALLY: Autofin Honda - 9985550099; 9701022300; UPPAL: Autofin Honda - 9985550099, 9989129090; DOMALGUDA: Autofin Honda - 9985550099, 8886629908; M.G. ROAD: Fortune Honda - 27570000, 9948888084; MALKAJGIRI: Fortune Honda - 27249166, 9948831000; SAINIKPURI: Fortune Honda - 27114200, 9948888085; KUSHAIGUDA: Fortune Honda - 65816112, 9948888767; NEW BHOIGUDA: Fortune Honda - 04029888801, 9948888051; W. MARREDPALLY: Fortune Honda - 29709044, 99488 88079; DAMMAIGUDA: Fortune Honda - 9948888048; SP ROAD: Fortune Honda - 48541878, 9948877736; KUKATPALLY: JSP Honda - 18005727177, 9959251133; MADINAGUDA: JSP Honda - 9959251188; CHINTAL: JSP Honda - 23084477, 9959891100; BALKAMPET: JSP Honda - 9959045592; MIYAPUR: JSP Honda - 9959891133; GANDIMAISAMMA: Ojasvi Honda - 9000003316; SOMAJIGUDA: Pratul Honda - 66732233, 7036532323; ERRAGADDA: Pratul Honda - 23801312, 9959532323; MALAKPET: Aadi Honda - 44178888/77/99, 9399999408; NAGOLE: Aadi Honda - 9399999402; MOOSARAMBAGH: Aadi Honda - 900030445; KOTHAPET: Aadi Honda - 9533120625; SANTOSH NAGAR: Aadi Honda - 9397999304, 8019798113; VANSTHALIPURAM: Deccan Honda - 8340866669, 8340866660; B N REDDY NAGAR: Deccan Honda - 04035164961, 04035164962; TADBUND: Raam Honda - 9100091054; BALANAGAR: Raam Honda - 9100211168; TIRUMALAGIRI: Raam Honda - 8886645057; ALWAL: Raam Honda - 9100091052; MEDCHAL: Sowmya Honda - 9951044400; TOLICHOWKI: Orange Honda - 9160188880; MASAB TANK: Orange Honda - 9581797921; BAHADURPURA: Maximus Honda - 7670820146/147/148/149, 9705806488; IBRAHIMPATNAM: Maximus Honda - 9293946999; ATTAPUR: Dwaraka Honda - 24001221, 8977001221; SHAMSHABAD: Dwaraka Honda - 9000633877; KONDAPUR: Vaishnaoi Honda - 9908822933, 9618277911; GACHIBOWLI: Vaishnaoi Honda - 8886604419, 8886604420; VIKARABAD: 8886720099, 8886940099; MADHAPUR: 7799345543, 7799765765; HABSIGUDA: Ride Honda - 7207022299, 9885418834; GHATESKAR: Ride Honda - 9885014931; MEDIPALLY: Ride Honda - 9885014935; KOMPALLY: Raam Honda - 9100771605; CHANDRAYANGUTTA: Maximus Honda - 8501026666, 24446477; NARSAPUR: A1 Honda - 9440202875; KOTHUR: Sun Honda - 08548-256161, 9000245092; TURKYAMJAL: Sri Sai Honda - 08415-234848, 9391334848; TUKKUGUDA: Dwarka Honda - 7730888843; MEDAK RC PURAM: Harmony Honda - 23180000, 9491025000; SANGAREDDY: VenkataSaai Honda - 9603755559; GAJWEL: VenkataSaai Honda -9133925559; SIDDIPET: Harmony Honda - 9491025048; ZAHEERABAD: Harmony Honda - 9491025020; SADASIVPET: Sree Krishna Honda - 9885921659; MEDAK: Sri Venkateshwara Honda - 9032003412, 08452-221999; TOOPRAN: VenkataSaai Honda - 9121095559; JOGIPET: VenkataSaai Honda - 9121395559.

For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com